
AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 251 కర్నూలు : చీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 18 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## మోడీ రాజకీయ ప్రస్థానం ఒక అద్భుతం: పవన్

అమరావతి



## అక్టోబర్ 1 నుంచే కొత్త మద్యం విధానం అమలు..!

అమరావతి



నూతన మద్యం పాలసీ పై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తో సచివాలయం వేదికగా మంత్రివర్గ ఉప సంఘం భేటీ అయింది. ఈ నేపథ్యంలో వారు కీలక నిర్ణయం తీసుకున్నారు. బుధవారం కొత్త మద్యం పాలసీని కేబినెట్ ఎదుట ప్రవేశ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 1 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం విధానం తీసుకొచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. '6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించాం.. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు ఇస్తాం.. గత ప్రభుత్వంలో మద్యం ధరలను

2

## ట్యాంక్‌బండ్‌పై గణనాథుల నిమజ్జన ప్రక్రియను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

### తొలి సీఎం ఆయనే.. సీఎం రేవంత్ రెడ్డి అరుదైన రికార్డు

హైదరాబాద్






# చంద్రబాబు పాలనకు 100 రోజులు.. వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

ఈ నెల 20వ తారీకు నుంచి 26 తేదీ వరకు
కూటమి ఎమ్మెల్యేలతో బుధవారం సీఎం చంద్రబాబు సమావేశం



## మరో పథకం పేరు మార్పు.. ప్రభుత్వం సంచలన నిర్ణయం

అమరావతి



ఏపీలో మరో పథకం పేరు మారిపోయింది. 'శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకం' పేరును మార్పు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ రీ సర్వే ప్రాజెక్టు గా ఈ పథకాన్ని మారుస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా గత ప్రభుత్వం 'శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకాన్ని తీసుకొచ్చింది. గ్రామాల్లో భూవివాదాలు, తగాదాలు లేకుండా చేయాలని అప్పటి

## వింతగా ఉంది.. జగన్ విద్యార్హతపై లోకేశ్ సెటైర్స్

అమరావతి



'నువ్వు ఏం చదివావో తెలియదు.. ఎక్కడ చదివావో అస్సలు తెలియదు. నువ్వు విద్యా శాఖ గురించి లెక్చర్ ఇవ్వడం వింతగా ఉంది ఫేక్ జగన్!. కనీస అవగాహన లేకుండా రాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం మీరు తీసుకున్న నిర్ణయం 1000 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పాలిట శాపంగా మారింది..' అంటూ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా

## టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో 110 మంది గుర్తింపు:

### గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్

అమరావతి



గత ప్రభుత్వ హయాంలో టీడీపీ పార్టీ కార్యాలయంపై పలువురు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడికి సంబంధించిన విచారణ కోర్టులో కొనసాగుతుండగా.. పోలీసులు.. దాడి చేసిన వారిని గుర్తిచే పనిలో పడ్డారు. ఈ క్రమంలో.. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో 110 మంది గుర్తించినట్లు గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. అలాగే మరికొంతమంది తమను అరెస్ట్ చేయొద్దంటూ ముందస్తుగానే కోర్టుకు వెళ్లారని.. అరెస్ట్ నుంచి మినహాయింపు పొందిన వారిని.. త్వరలోనే విచారణకు పిలిస్తామన్నారు. అలాగే ఇటీవల జరిపిన విచారణలో బాపట్ల ఎంపీ.. నందిగం సురేష్ సహకరించారన్నారు. అలాగే ఆయన తమ విచారణలో చెప్పిన సమాధానాలను క్రాస్ చెక్ చేసుకుంటాని.. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై.. శాఖాపరమైన చర్యలు తీసుకున్నామని.. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు.

## రాష్ట్రానికి మూడు రోజుల పాటు వర్ష సూచన



అమరావతి

పది రోజుల క్రితం దంచికొట్టిన భారీ వర్షాలు గత వారం రోజులుగా ఏపీ రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కలిగించాయి. ఈ భారీ వర్షాల కారణంగా ఏర్పడిన వరదల నుంచి ఇప్పుడిప్పుడే ప్రజలు కోలుకుంటున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ పిడుగు లాంటి వార్త చెప్పింది. రాష్ట్రంలో మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ముఖ్యంగా.. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడే అవకాశం ఉందని

# భూమిలేని పేదలకు ఏడాదికి రూ. 12 వేలు

### ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవం

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





ఖమ్మం : ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల్లో భాగంగా భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఈ ఏడాది నేరుగా వారి ఖాతాల్లో 12 వేల రూపాయలు జమ చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

బుధవారం మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో దళిత బంధు రెండో విడత లబ్ధిదారులు

## సీఎం రేవంత్ ఇంటి వద్ద బాంబ్.. అనుమానితుడిని గుర్తించిన పోలీసులు

తెలంగాణ



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇంటి వద్ద ఓ అనుమానిత బ్యాగ్ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించింది. ఆ బ్యాగ్‌లో బాంబు ఉందని ప్రచారం జరగడంతో కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. మరోవైపు అప్రమత్తమైన అధికారులు తనిఖీలు చేపట్టి అది డమ్మీ బాంబుగా నిర్ధారించడంతోపాటు ఇద్దరిని అదుపులోకి

## మోడీ రాజకీయ ప్రస్థానం ఒక అద్భుతం: పవన్

అతి సామాన్యమైన కుటుంబంలో జన్మించి, సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రయాణం ప్రారంభించి అసామాన్యమైన భారత ప్రధానిగా పదవీబాధ్యతలు నిర్వర్తించిన నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానం ఓ అద్భుతమని ఉప ముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్‌లో ఆయన మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ శక్తిసామర్థ్యాలకు, భారతీయతలోని గొప్పదనానికీ అంతర్జాతీయ యవనికపై మరింత ప్రాచుర్యం కలిగించిన వారిలో మోడీ అగ్రగణ్యులని కొనియాడారు.

భారతదేశాన్ని ప్రపంచంలో ప్రబల ఆర్థిక శక్తిగా రూపొందించే సంకల్పంతో ఆయన వడివడిగా వేస్తున్న అడుగులు బహు ప్రశంసనీయం అన్నారు. వరుసగా పుష్కర కాలానికిపైగా గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, వరుసగా మరో మూడు పర్యాయాలు అఖండ భారతావనికి ప్రధానిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించడం 'న భూతో న భవిష్యతి'. అటువంటి గొప్ప రాజకీయ మానవతావాది నాయకత్వంలోని ఎన్.డి.ఏ.లో తాను సైతం భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నానని పవన్ ట్వీట్ చేశారు.

## అక్టోబర్ 1 నుంచే కొత్త మద్యం విధానం అమలు..!

విపరీతంగా పెంచారు.. మద్యం రేట్ పెరగడంతో పేదలు గంజాయికి అలవాటుపడ్డారు.. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తాం' అని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది. పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై మంత్రివర్గ ఉప సంఘానికి సీఎం పలు సూచనలు చేసినట్లు సమాచారం. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారంలోపు దీనిపై ప్రకటన వచ్చే అవకాశముంది. కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం నూతన మద్యం విధానాన్ని ఖరారు చేయనున్నారు.

## రాష్ట్రానికి మూడు రోజుల పాటు వర్ష సూచన

వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే ఛాన్స్ ఉందని అంచనా వేసింది.

## సీఎం రేవంత్ ఇంటి వద్ద బాంబ్.. అనుమానితుడిని గుర్తించిన పోలీసులు

తీసుకున్నారు. పోలీసులు అనాధికారికంగా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి నివాసం ఏరియా నుంచి వెళ్తున్న ఆటో డ్రైవర్‌కు ఓ వ్యక్తి అనుమానస్పదంగా బ్యాగు వదిలి వెళ్లడం కనిపించింది. ఆ బ్యాగులో ఏవో వస్తువులు ఉన్నట్లు గమనించిన ఆటో డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. రంగంలోకి దిగిన పోలీసులు క్లూస్ టీం, బాంబ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు చేట్టారు. దీంతో ఆ బ్యాగులో సినిమాల్లో వాడే డమ్మీ బాంబు కనిపించింది. దీంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు ఆ బ్యాగు వదిలి వెళ్లిన వ్యక్తి కోసం సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. సీసీ ఫుటేజీలో నమోదైన బైక్ నంబర్ ఆధారంగా బ్యాగ్ వదిలేసింది శ్రీకృష్ణనగర్‌కు చెందిన చేపల వ్యాపారి టిల్లుగా పోలీసులు గుర్తించారు. సినీ పరిశ్రమకు చెందిన ఓ పరిచయస్తుడి బండి తీసుకోని వెళ్తున్న టిల్లు.. జూబ్లీహిల్స్‌లో సీఎం ఇంటి సమీపంలో మూత్రవిసర్జన చేశాడు. ఆ సమయంలో జేబులో ఉన్న కాగితాలు బైక్ కవర్లో పెడుతుండగా బ్యాగులో బాంబులాంటి వస్తువులు కనిపించాయి. దీంతో భయపడిపోయిన టిల్లు ఆ బ్యాగును అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన ఆటో డ్రైవర్ బాంబుల బ్యాగ్ అక్కడ పడేసి పోయినట్టు అపోహపడి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో అటు పోలీసులు ఇటు రాజకీయ నాయకులు కలవరపాటుకు గురయ్యారు. కాగా, ఘటనకు సంబంధం ఉన్న ఇద్దరి వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## వింతగా ఉంది.. జగన్ విద్యార్హతపై లోకేశ్ సెటైర్స్

లోకేశ్... పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌కు గట్టి జవాబిచ్చారు. విద్యావ్యవస్థపై జగన్ చేసిన విమర్శలకు లోకేశ్ స్పందించారు.

'సీబీఎస్ఈ విధానంలో పరీక్షలు రాయడానికి అవసరమైన సామర్థ్య పెంపు, ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణ ఇవ్వకుండానే వైసీపీ హయాంలో పరీక్షా విధానం మార్చడం వల్ల పదో తరగతి చదువుతున్న 75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఆత్మలతో కాకుండా నిపుణులతో చర్చించి వచ్చే విద్య సంవత్సరం 6వ తరగతి నుండే పరీక్షా విధానంలో మెల్లగా మార్పులు తీసుకొచ్చి సీబీఎస్ఈ లో పరీక్షలు రాసేందుకు సిద్ధం చేస్తాం. గుడ్డు చిక్కి, ఆఖరికి ఆయమ్మల జీతాలు కూడా బకాయి పెట్టి పోయిన కంసమామ అయిన మీరు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. అన్నట్టు మీరు అంత ఉద్ధరిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గినట్టో సెలవివ్వండి..' అంటూ జగన్‌కు ట్విట్టర్‌లో విద్యాశాఖ మంత్రి లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

# మరో పథకం పేరు మార్పు.. ప్రభుత్వం సంచలన నిర్ణయం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ యోచించారు. ఇందులో భాగంగ భూముల సమగ్ర రీ సర్వే చేపట్టారు. అయితే ఈ పథకం ఆచరణలోకి వచ్చే సరికి అవకతవకలు చోటు చేసుకున్నాయి. దీంతో బాధితులు లబో దిబోమన్నారు. 'శాశ్వత భూ హక్కు-భూ రక్ష' పథకంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆ పథకం పేరుతో చేస్తున్నతప్పులను అప్పటి ప్రతిపక్షం టీడీపీ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము అధికారంలోకి వస్తే 'శాశ్వత భూ హక్కు-భూ రక్ష' పథకాన్ని ప్రక్షాళన చేస్తామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు చెప్పారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ పథకం పేరు మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

# భూమిలేని పేదలకు ఏడాదికి రూ. 12 వేలు

### ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవం

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

847 కుటుంబాలకు 15 కోట్ల 54 లక్షల 32 వేల 620 రూపాయల మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరంకుశ రాచరిక పాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజాస్వామ్య పాలనలోకి వచ్చినందున ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఈ ప్రకటనను వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే అవుతుందన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరమ పవిత్రమని, వీటిని గౌరవించే ప్రతి ఒక్కరూ సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా స్వాగతించి గౌరవించాలన్నారు.

త్వరలో ఇందిరమ్మ ఇండ్లు..

రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని భట్టి చెప్పారు. ఇప్పటికే భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఆరు లక్షల రూపాయలు, ఇతర లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తుందన్నారు. సేంద్రియ వ్యవసాయం సాగు ద్వారా రైతులు చేసే ఆహార ఉత్పత్తులను విక్రయించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి కొనుగోలుదారులతో నేరుగా రైతులకు ఒప్పందం చేయిస్తుందని వెల్లడించారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేసే విధంగా ప్రజాప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి స్వయంసహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పిస్తుందని తెలిపారు. మధిర నియోజకవర్గంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చే స్వయంసహాయక సంఘాల మహిళలకు సంపూర్ణ సహకారం అందిస్తానని వెల్లడించారు. గత ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్లో పెట్టిన ఆసుపత్రి మందుల బిల్లులు, కల్యాణ లక్ష్మి, మధ్యాహ్న భోజనం కార్మికుల గౌరవ వేతనం, హాస్టల్ మెస్ బిల్లుల బకాయిలను ప్రజాప్రభుత్వం క్లియర్ చేసిందని వెల్లడించారు.

మధిర ప్రజలు తలెత్తుకునేలా పరిపాలన చేస్తా

తనకు ఓట్లు వేసి గెలిపించిన మధిర నియోజకవర్గ ప్రజలు తలెత్తుకునే విధంగా ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నానని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం అంకితభావంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చడానికి సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజలకు పంచడం కోసమే పని చేస్తానని చెప్పారు. దళితబంధు యూనిట్స్ ను లబ్ధిదారుల నుంచి కొనడానికి వీలులేదని, బెదిరించి తీసుకువెళ్లడం నేరమని గుర్తు చేశారు. లబ్ధిదారులను బెదిరించి తీసుకువెళ్లిన యూనిట్స్ ను తిరిగి తీసుకువచ్చి అప్పగించాల్సిన బాధ్యత స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు.

# ట్యాంక్‌బండ్‌పై గణనాథుల నిమజ్జన ప్రక్రియను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

### తొలి సీఎం ఆయనే.. సీఎం రేవంత్ రెడ్డి అరుదైన రికార్డు

హైదరాబాద్ లో గణనాథుల నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరుగుతుంది. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న లంబోదరుడి విగ్రహాలు బుధవారం తెల్లవారుజాము నుంచే గంగ ఒడికి చేరుతున్నాయి. నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు అన్నింటినీ ఆయా ప్రభుత్వ శాఖలు పర్యవేక్షిస్తున్నాయి. అలాగే ట్యాంక్‌బండ్‌పై గణనాథుల నిమజ్జన ప్రక్రియను తాజాగా సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. ఖైరతాబాద్ గణేషుడు నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రికార్డు సాధించారు. ఇది వరకు ఎవరూ చేయనటువంటి అసాధారణ రీతిలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ట్యాంక్‌బండ్‌పై కాలినడకన స్వయంగా నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. జీహెచ్ఎంసీ కార్మికులు, క్రేన్ ఆపరేటర్స్‌తో సీఎం మాట్లాడారు. మరోవైపు తరలి వచ్చిన భక్తులతో సీఎం ముచ్చటించారు. ఈ సంఘటనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఇలాంటి విధంగా ఏ ముఖ్యమంత్రి ఇలా చేయలేదని, ప్రజల మనిషి అని కొనియాడారు. కాగా, గతంతో పోలిస్తే ఈ సారి గణపతి మండపాలు పెరిగాయి. దాదాపు లక్ష విగ్రహాలు హుస్సేన్‌సాగర్‌కు తరలి వస్తాయని, గురువారం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేశారు.

## శ్రీవారి దర్శనానికి వెళ్లేవారికి గుడ్ న్యూస్..దర్శనం టికెట్లు, గదులపై కీలక అప్‌డేట్

తిరుమల

:తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. డిసెంబర్ నెలకు సంబంధించి శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటాను సెప్టెంబరు 18 న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.

ఇక ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం సెప్టెంబరు 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు భక్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ టికెట్లు పొందిన వారు సెప్టెంబరు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లిస్తే లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.

డిసెంబర్ నెలకు సంబంధించి శ్రీవారి టికెట్ల విడుదల తేదీల వివరాలు..

ఆర్జిత సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ : సెప్టెంబరు 18 ఉదయం 10గంటల నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు సెప్టెంబరు 21న ఉదయం 10గంటలకు విడుదల.

వర్చువల్ సేవలు, దర్శన స్లాట్లకు సంబంధించి టికెట్లు సెప్టెంబరు 21న మధ్యాహ్నం 3గంటలకు విడుదల.

అంగప్రదక్షిణం టోకెన్ల కోటా 23న ఉదయం 10గంటలకు విడుదల.

శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించి డిసెంబరు నెల కోటా 23న ఉదయం 11 గంటలకు విడుదల. వృద్ధులు, దివ్యాంగుల దర్శన టికెట్ల కోటాను సెప్టెంబరు 23న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను సెప్టెంబరు 24న ఉదయం 10 గంటలకు విడుదల. డిసెంబరు నెల వసతి గదుల కోటాను సెప్టెంబరు 24న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల.

సెప్టెంబరు 27న శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు విడుదల చేయనున్నారు.

శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు https://ttdevasthanams.ap.gov.in% వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

# శ్వేత ఐలమ్మ నియామకం హర్షణీయం

యర్రగొండపాలెం (అఖండ భూమి)



రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు : దేవలూటి శంకర్.తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా చాకలి ఐలమ్మ వారసురాలైన శ్వేత ఐలమ్మను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయం అని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ ఒక ప్రకటన లో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం కోఠి మహిళా యూనివర్సిటీ కి తెలంగాణ తల్లి వీరనారి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్ లో ఇంకా ఉన్నతమైన స్థానంలో శ్వేత ఐలమ్మ ఉండాలి అని ఆకాంక్షి%శీ%చారు.ఐలమ్మ 39వ వర్ధంతి ని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ర్పించారు.

# స్వచ్ఛత హీ సేవను ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ళ

## పాటూరులో నిర్వహించిన ర్యాలీ

వేపాడ (అఖండ భూమి)




కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టిన స్వచ్ఛత హీ సేవను అందరం ఐకమత్యంగా జయప్రదం చేద్దామని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పిలుపునిచ్చారు.మండలంలోని పాటూరు గ్రామంలో మంగళవారం ఆమె స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా ఎంపిఓ గొర్లె రాంబాబు స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞ చేయించగా మండల పంచాయతీ విస్తరణ అధికారిని ఉమా కార్యక్రమ లక్ష్యం, అమలు తీరు, ప్రజా ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోళ్ళ మాట్లడుతూ వచ్చే నెల 2వ తేదీ వరకూ కొనసాగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా మాస్ పబ్లిక్ ఈవెంట్స్, ర్యాలీలు, వర్క్ షాపులు, క్విజ్లు, గ్రామసభలు, స్వచ్ఛత ప్రతిజ్ఞలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వచ్ఛత ఫుడ్ వంటి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.అనంతరం గ్రామంలో స్వచ్ఛత హి సేవ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు బుద్ద అప్పల నాయుడు, కొట్యాడ రమణమూర్తి, గొంప వెంకటరావు, గోగాడ జగన్నాథం నాయుడు, గోకేడ నాగభూషణం, గుంటపల్లి దేముడు నాయుడు, మండల స్థాయి అధికారులు,పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం,

త్రిపురాంతకం(అఖండ భూమి)



ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమము లో భాగంగా గొల్లపల్లి గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛభారత మిషన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రామ ప్రజలకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, సర్పంచ్,గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి నూకరాజు త్వరగా కోలుకోవాలి

## ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)



విశాఖపట్నం ఆయుష్మాన్ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్న జడ్పిటిసి వారా నూకరాజు త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో యధావిధిగా పాల్గొనాలని పాడేరు ఎమ్మెల్యే మచ్చరాశ విశ్వేశ్వర రాజు అన్నారు. విశాఖపట్నం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారా నూకరాజును మంగళవారం ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పరామర్శించారు ఈ సందర్భంగా జడ్పిటిసి నూకరాజుకు అంచుతున్న వైద్య సేవలు గురించి అలాగే వ్యాధి యొక్క తీవ్రతను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన డాక్టర్ తో మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు అనంతరం నూకరాజుతో ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు మాట్లాడుతూ త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని కోరారు

# రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్పష్టీకరణ

వేపాడ (అఖండ భూమి)






రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను మంజూరు చేస్తామని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్పష్టికరించారు.మండలంలోని పాటూరు గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక జగనన్న కోలనీలో నిర్మాణం పూర్తి చేసుకున్న గొల్లవిల్లి సోమేశ్వరి ఇంటి గృహప్రవేశం కోసం ఎమ్మెల్యే కోళ్ల రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపిడిఓ పట్నాయక్ తదితరులు ఏర్పాటు చేసిన వేదికపై ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడారు.నియోజకవర్గంలోని కూటమి నాయకుల సహకారంతో ప్రజారంజక పాలనకు శ్రీకారం చుడతామన్నారు. మూడు సార్లు నన్ను నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినందున వారి ఋణం తీర్చుకోవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. వచ్చే ఏడాది మార్చి నెల నుంచి కొత్త గృహాల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇంటి నిర్మాణం కోసం 3సెంట్ల స్థలంతో పాటు 4లక్షలు మంజూరు చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సంకల్పంతో ఉన్నారన్నారు. అలాగే నియోజకవర్గంలో అత్యవసర రోడ్ల నిర్మాణం కోసం 20 కోట్ల వ్యయంతో నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొట్యాడ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ద్వారపూడి మంగమ్మ, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ పట్నాయక్, మండల తహశీల్దార్ సన్యాసి నాయుడు, హౌసింగ్ డిఈఈ శ్రీనివాసన్, ఏఈ గంటా అప్పల నాయుడు, వల్లంపూడి ఎస్సై దేవి,పంచాయితీ కార్యదర్శి సంధ్య, వీఆర్వో రాజు, ఎస్ కోట మండల టీడీపీ అధ్యక్షుడు జివిఎస్ నాయుడు , మండల టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,జామి అప్పల నాయుడు, బుద్ద అప్పలనాయుడు, ముమ్ములూరు రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# "ఈశ్వరమ్మ" 2014లో డీలర్ ను కాదా!



## సారా కాసే వాళ్లతో నాపై ప్రకటనలా!

## ఏఎంసి మాజీ చైర్మన్" జైతి రాజులమ్మ"

కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)

సారాయి కాసే వాళ్లతో నాపై ప్రకటనలు ఇచ్చే స్థాయికి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దిగజారి పోయారని చింతపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ జై రాజులమ్మ విమర్శించారు. మంగళవారం జైత్ రాజులమ్మ స్థానిక విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిడ్డి ఈశ్వరమ్మ 2014లో వైసిపి పార్టీ నుండి పోటీ చేసినప్పుడు జైతి రాజులమ్మ ఎస్ హెచ్ జి డీలర్ ను అని తెలియదా? ఎమ్మెల్యే గెలుపు కోసం ఆనాడు రాత్రినక పగలనక ప్రతి గ్రామం పంచాయతీ తిరిగినప్పుడు డీలర్ అని గుర్తుకు రాలేదా అన్నారు అలాగే తానేమి నాలుగు రాజకీయ పార్టీలు మారలేదని భారత కమ్యూనిస్టు పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరానని దివంగత రాజశేఖరరెడ్డి మృతితో జగనన్న కోసం ఆయన వెంట నడిచామన్నారు. జగన్మోహన్ రెడ్డికి మాయమాటలు చెప్పి టికెట్ తెచ్చుకొని గెలిచిన అనంతరం మేము వేసిన ఓట్లన్నీ మీ ఇష్టం వచ్చినట్లు అమ్ముకున్నావాని అది నీ నీచమైన చరిత్రని విమర్శించారు తాను ఎన్నిసార్లు పోటీ చేసినా ఓడిపోయినా తమకేమీ నష్టం లేదని కానీ తాను పోటీ చేస్తూనే ఉంటానని అన్నారు ఎమ్మెల్యేగా మరోసారి పోటీ చేసి గెలవకపోతే మీ పరిస్థితి ఏంటో తెలుసుకోవాలన్నారు. ఎప్పటికైనా వైసీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అని చెప్పుకోక తప్పదని అన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసి మూడోసారి కూడా ఓడిపోతే వచ్చే పెన్షన్ కూడా రాకుండా పోతుందేమో ఆలోచించుకోవాలని అయినా చంద్రబాబు నాయుడు మరోసారి టికెట్ కూడా ఇచ్చే పరిస్థితి లేదని అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అయి ఉండి సారాయి కాసుకొని అమ్ముకునే వాళ్ళతో నాపై ప్రకటనలు ఇచ్చే పరిస్థితికి వచ్చారని, ఇప్పటికే కూటమి కట్టినట్టు మిమ్మల్ని కూటమి ఏర్పాటు చేసుకొని అందరూ వదిలేశారని విమర్శించారు. ఈ విషయాలు అన్ని తెలిసి కనీసం పత్రిక ముఖంగా ప్రకటనలు ఇవ్వలేని స్థితి మీకు ఏర్పడిందని జైతి రాజులమ్మ విమర్శించారు

# ఈశ్వరమ్మ 2014లో డీలర్ ను కాదా!



## సారా కాసే వాళ్లతో నాపై ప్రకటనలా!

## ఏఎంసి మాజీ చైర్మన్ జైతి రాజులమ్మ

కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)

రాత్రులు సారాయి కాసి పగలు రాజకీయాలు చేసే వాళ్లతో నాపై ప్రకటనలు ఇచ్చే స్థాయికి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దిగజారి పోయారని చింతపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ జైతి రాజులమ్మ విమర్శించారు. మంగళవారం జైతి రాజులమ్మ స్థానిక విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిడ్డి ఈశ్వరమ్మ 2014లో వైసిపి పార్టీ నుండి పోటీ చేసినప్పుడు జైతి రాజులమ్మ ఎస్ హెచ్ జి డీలర్ ను అని తెలియదా? ఎమ్మెల్యే గెలుపు కోసం ఆనాడు రాత్రినక పగలనక ప్రతి గ్రామం పంచాయతీ తిరిగినప్పుడు డీలర్ అని గుర్తుకు రాలేదా అన్నారు అలాగే తానేమి నాలుగు రాజకీయ పార్టీలు మారలేదని భారత కమ్యూనిస్టు పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరానని దివంగత రాజశేఖరరెడ్డి మృతితో జగనన్న కోసం ఆయన వెంట నడిచామన్నారు. జగన్మోహన్ రెడ్డికి మాయమాటలు చెప్పి టికెట్ తెచ్చుకొని గెలిచిన అనంతరం మేము వేసిన ఓట్లన్నీ మీ ఇష్టం వచ్చినట్లు అమ్ముకున్నావాని అది నీ నీచమైన చరిత్రని విమర్శించారు తాను ఎన్నిసార్లు పోటీ చేసినా ఓడిపోయినా తమకేమీ నష్టం లేదని కానీ తాను పోటీ చేస్తూనే ఉంటానని అన్నారు ఎమ్మెల్యేగా మరోసారి పోటీ చేసి గెలవకపోతే మీ పరిస్థితి ఏంటో తెలుసుకోవాలన్నారు. ఎప్పటికైనా వైసీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అని చెప్పుకోక తప్పదని అన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసి మూడోసారి కూడా ఓడిపోతే వచ్చే పెన్షన్ కూడా రాకుండా పోతుందేమో ఆలోచించుకోవాలని అయినా చంద్రబాబు నాయుడు మరోసారి టికెట్ కూడా ఇచ్చే పరిస్థితి లేదని అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అయి ఉండి సారాయి కాసుకొని అమ్ముకునే వాళ్ళతో నాపై ప్రకటనలు ఇచ్చే పరిస్థితికి వచ్చారని, ఇప్పటికే కూటమి కట్టినట్టు మిమ్మల్ని కూటమి ఏర్పాటు చేసుకొని అందరూ వదిలేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు గిరిజనులలో జోలికొస్తే తల తెగ నరుకుతా అని ప్రకటించన మాట ఎలా మర్చిపోయారో అదే విధంగా తాను డీలర్ అని కూడా మర్చిపోయి ఉంటారని గిడ్డి ఈశ్వరి గజినీ టైఫా అని ఎద్దేవా చేశారు. ఈ విషయాలు అన్ని తెలిసి కనీసం పత్రిక ముఖంగా ప్రకటనలు ఇవ్వలేని స్థితి మీకు ఏర్పడిందని జైతి రాజులమ్మ విమర్శించారు

# శ్రీశైల క్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమలు....

శ్రీశైలం (అఖండ భూమి)

దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపతంలో భాగంగా మంగళవారం నిర్వహించిన శ్రీ ఎస్ లలిత భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఆలయ దక్షిణ మాడ వీధిలో నిత్య కళ రాదన వేదిక వద్ద మంగళవారం సాయంకాలం నుండి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర వినాయక కరుణించరా శ్రీశైలం పార్వతి నాథుడా శ్రీశైలం శ్రీగిరి మల్లన్న, ఎవరికి ఎవరు ఈశ్వర ఈషా మహేశా, కైలాస వాస, మొదలైన భక్తి గీతాలు తిరుపతి వెంకయ్య చంద్రశేఖర్ బసప్ప రామచంద్రయ్య బీమప్ప గణపతి,శ్రీదేవి ఆదిలక్ష్మి, శుభ రత్నమ్మ కోటేశ్వరమ్మ సువాసిని తదితరులు ఆలపించారు . ఈ కార్యక్రమానికి హార్మోనియం సహకారాన్ని మహేశ్వర్ రెడ్డి తబలా కార్యక్రమాన్ని బి. వి కుమార్ నాయుడు అందించారు. ఈ నిత్య కళారాధనలో భాగంగా హరికథ బుర్రకత సంప్రదాయ నిత్యం వాయిద్యం సంగీతం భక్తి రంజని కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీ స్వామి అమ్మవార్లకు ఆయా కైకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని,ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## త్రిపురాంతకం మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



త్రిపురాంతకం(**అఖండ భూమి**)
స్వచ్ఛత హీ సేవా కార్యక్రమము లో భాగంగా త్రిపురాంతకం ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో త్రిపురాంతకం గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా స్వచ్ఛఆంధ్రస్వచ్ఛభారత మిషన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పొన్నాల వెంకటలక్ష్మి గ్రామ సచివాలయం 1,2 సిబ్బంది ఎం ఏ ఓ -2 రాజశేఖర్ రెడ్డి ,ఎంపీడీవో ప్రసాదరావు, ఆఫీస్ సిబ్బంది ఏ పి ఎం కృపమ్మ మరియు గ్రామ ప్రజలు, విద్యార్థులు,పారిశు ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ములగలమెట్టలో భారీ అన్న సమారాధన కార్యక్రమం
### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

కొయ్యూరు అల్లూరి జిల్లా (**అఖండ భూమి**)



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ ములగలమెట్ట గ్రామంలో భారీ ఎత్తున అన్న సమరాధనా కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా గ్రామస్తులునిర్వహించారు. ఈ అన్న సమాధాన కార్యక్రమానికి వందలాది మంది భక్తులు తరలి వచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్న సమారాధనకార్యక్రమం జాతీయ రహదారిని ఆనుకొని ఏర్పాటు చేయడంతో ఈ రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ములగల మెట్ట గ్రామస్తుడు నాగం అబ్బాయి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే ఈ ఏడాది కూడా అన్న సమారాధన కార్యక్రమం భక్తులందరి సహాయ సహకారాలతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు అదేవిధంగా బుధవారం బొజ్జ గణపయ్య నిమజ్జన కార్యక్రమం కూడా అత్యంత వైభవంగా తీన్మార్ డాన్స్ లు డిజె సౌండ్ , మందు గుండు సామాగ్రితో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ అన్న సమారాధన కార్యక్రమంలో సిద్ధి వినాయక యూత్ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఐ. టి. వరం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

పుల్లలచెరువు (**అఖండ భూమి**)




స్వచ్ఛత హీ సేవా కార్యక్రమము లో భాగంగా ఐ. టి. వరంయంపిపి స్కూల్ పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా స్వచ్ఛఆంధ్రస్వచ్ఛభారత మిషన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం 1,2 సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ పాండురంగరావు వెల్ఫేర్ అసిస్టెంట్ వస్త్రామ్నాయక్ ఈశ్వర్ నాయక్ గ్రామ యంపిపి స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు వెటర్నరీ అసిస్టెంట్ దీవెన అగ్రికల్చర్ అసిస్టెంట్ వసంతరెడ్డి మరియు గ్రామ ప్రజలు, విద్యార్థులు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువు మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

పుల్లలచెరువు
(**అఖండ భూమి**)



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమము లో భాగంగా పుల్లలచెరువు ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో పుల్లలచెరువు గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా స్వచ్ఛఆంధ్రస్వచ్ఛభారత మిషన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఓబులు గ్రామ సచివాలయం 1,2 సిబ్బంది, మున్నా ఈఓర్డి ఆఫీస్ స్వచ్ఛ భారత్ సామాయేలు మరియుఅంగన్వాడీ సిబ్బంది గ్రామ ప్రజలు, విద్యార్థులు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్లో సామూహిక సీమంతాలు.



ఆలమూరు(**అఖండ భూమి**)
ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక హెల్త్ సెంటర్ నందు మంగళవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ పద్ధతిలో పళ్ళు, పువ్వులు, చీరలతో ఒడి నింపి బహుమతులు అందజేసి అభినందించారు. ముందుగా పోషణ అభియాన ర్యాలీ నిర్వహించి, పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మందపల్లి జాస్మిన్, ఏఎన్ఎం నేధులూరి వరలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జాకేరులో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం



### బాలబాలికలకు మాత్రలు మింగించిన సర్పంచ్ బుద్ద

వేపాడ (**అఖండ భూమి**)
మండలంలోని జాకేరు గ్రామంలో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వెల్నెస్ కేంద్రం వద్ద ఎంఎల్ హెచ్ పి, ఏ ఎన్ ఎం ల సమక్షంలో గ్రామ సర్పంచ్ బుద్ద చిన్నమ్మలు, అప్పల నాయుడు దంపతులు చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ చిన్నమ్మలు మట్లాడుతూ చిన్నారులు పరిశుభ్రంగా ఆరోగ్యంగా,క్రమశిక్షణగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చెడుమార్గంలో పయనిస్తున్న యువత
### వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి



వేపాడ(**అఖండ భూమి**)
తల్లిదండ్రులంటే భయంలేక నేటి యువతీ యువకులు చెడు మార్గంలో పయనించడం ద్వారా భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని,తల్లిదండ్రులు పట్టించుకోకుంటే సర్వనాశనం చేసుకోవడం తథ్యమని వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి హితవు పలికారు.మండలంలోని పాటూరు గ్రామంలో మంగళవారం వల్లంపూడి ఎస్సై దేవీ సమాజంలో జరుగుతున్న నేరాలు ఘోరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ మద్యానికి బానిసలైన యువతరం మద్యం అవసరం పడినప్పుడు ఇళ్ళల్లో దొంగతనాలు చేయడం, సెల్ ఫోన్లు దొంగలించడం, చైన్ స్నాచింగ్ చేయడం వంటి దురవలవాటులకు పాల్పడుతూ జైలుపాలవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటివద్ద తల్లిదండ్రులు, స్కూలులో టీచర్లు, సమాజంలో అనుభవంతులైన పెద్దలు మంచిగా ఆలోచన చేసి యువతరాన్ని సన్మార్గంలో నడిపిపించాలని ఎస్సై దేవీ సూచించారు.

## వినాయక నవరాత్రుల సందర్భంగా భారీ అన్న సంతర్పణ ....

నక్కపల్లి (**అఖండ భూమి**)



రాజయ్యపేట గ్రామంలో శ్రీ భాల వినాయక యూత్ వారు వినాయక నవరాత్రుల సందర్భంగా వారి అన్నసంతర్పణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి వినాయక యూత్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా అన్నసంతర్పణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ తోట నగేష్ హాజరవడం జరిగింది. తదుపరి విఘ్నేశ్వరుని దర్శించుకొని. అలాగే నియోజకవర్గంలోనే సభ్యత్వ కార్యక్రమంలో 558 సభ్యత్వాలు చేయించి ముఖ్యపాత్ర వహించినటువంటి జనసేన పార్టీ రాజయ్యపేట ప్రెసిడెంట్ పిక్కి స్వామి కు తోట నగేష్ చేతుల మీదగా సన్మానం చేయడం జరిగింది.

## గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

ఆలమూరు(**అఖండ భూమి**)





గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండలంలోని పలువురు సర్పంచులు అన్నారు. మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలంలోని 18 గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచులు అధ్యక్షతన స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించి, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన గొప్ప పథకం స్వచ్ఛభారత్ అన్నారు. ప్రధాని మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు గ్రామ పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ తాడి అచ్చారావు మార్గంలో పయనిద్దాం
### మండల మాల మహానాడు అధ్యక్షుడు దేబార్కి

వేపాడ (**అఖండ భూమి**)



ఎస్సీ ఎస్టీ బీసీ కులాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన స్వర్గీయ తాడి అచ్చారావు మార్గంలో పయనించి ప్రజా సేవకు అంకితమవుదామని మండల మాల మహానాడు అధ్యక్షుడు దేబార్కి కిరణ్ అన్నారు. మండల కేంద్రం వేపాడ అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద స్వర్గీయ తాడి అచ్చారావు 4వ వర్ధంతి సంస్మరణ దినోత్సవాన్ని మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు.అనంతరం అచ్చారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్బంగా దేబార్కి కిరణ్ మాట్లాడుతూ పూర్వపు విశాఖ విజయనగరం జిల్లాల్లో వేలాది మంది ఎస్సై ఎస్టీ బీసీ కులాల వారికి ప్రభుత్వ భూముల వారికి పట్టాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,ఆదపురెడ్డి ముత్యాల నాయుడు, సోంపురం, చామలాపల్లి సర్పంచులు మురిపిండి గంగరాజు, కోలా సతీష్, ఏడువాక అప్పల నాయుడు, చామంతుల గంగాధర్, ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ,వేపాడ మాజీ సర్పంచ్ దేబార్కి అప్పారావు, గట్టు వెంకన్న, కుమ్మరి నారాయణ, తుమ్మి రవికుమార్,అప్పారావు, డప్పు రాజు, జి వెంకటరమణ, దేబార్కి రవి తదితరులు పాల్గొని అచ్చారావు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

## గాదె యువసేన దహన సంస్కారాలకు 10,000 రూపాయలు ఆర్థిక సాయం

పిట్టవానిపాలెం :(**అఖండ భూమి**)



పిట్టవానిపాలెం మండల కేంద్రంలోని పిట్టలవానిపాలెం గ్రామ శివారులోని రెడ్ల పాలెంలో ముచ్చు సాంబిరెడ్డి గుండెపోటుతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న గాదె యువసేన దహన సంస్కారాల నిమిత్తం 10,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్ దేగల రవి రెడ్డి తుమ్మ శివరెడ్డి ఆలవల అశోక్ రెడ్డి పులుగు సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు

# “జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం”

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**
మండలంలో సర్వసిద్ది పి.హెచ్.సి పరిధిలో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ. నిర్వహణ.అనకాపల్లి జిల్లా యస్. రాయవరం మండలం సర్వసిద్ది పి.హెచ్.సి పరిధి లో గల అన్ని గ్రామాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.ఎస్.వి. కె.బాలాజీ ఆదేశాల మేరకు ఆరోగ్య విస్తరణ అధికారి టి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో పి.హెచ్. ఎన్...ఎం.రత్న సఖి ,హెల్త్ విజిటర్ వై.సూర్యకుమారి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ ,బి.ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఎం.ఎల్.హెచ్.పి లు, హెల్త్ సెక్రటరీ లు,ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు , ప్రైవేటు, గవర్నమెంట్ స్కూల్ ఉపాధ్యాయులు సహకారం తో ఘనంగా నిర్వహించినట్లు, అలాగే ఈ నెల 25 వ తేదీన ఈ రోజు స్కూల్ కు హాజరు కాని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు మాప్ అప్ రౌండ్ లో భాగంగా వేస్తామని ఆరోగ్య విస్తరణ అధికారి టి నాగేశ్వరరావు తెలిపారు. అలాగే ఎస్.రాయవరం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వినయ్ స్కూల్, గురజాడ స్కూల్, గర్ల్స్ హైస్కూల్ ఆవరణలో ఎఫ్.డి.పి.క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ నులిపురుగులను ప్రతి అరు నెలలకు ఒకసారి అల్బెండజోల్ మాత్రలు కేంద్ర ప్రభుత్వం అదేశాలుకు అనుగుణంగా స్కూలుకు వెళ్లే పిల్లలు నుండి కాలేజి చదివే వయసున్న పిల్లల వరకు నులిపురుగులు, ఏలిక పాములు బారిన పడి చదువు పై ఏకాగ్రత లోపించటం, త్వరగా అలసిపోవడం ,అమ్మాయిలకు నెలసరీలు సక్రమంగా రాకపోవటం ఈ లక్షణాలు కలిగి ఉండి రక్తహీనత ( ఎనీమియా ) బారిన పడి ప్రాణాపాయం కలుగకుండా నేషనల్ డి వార్మింగ్ డే ను జరుపుకుంటున్నామని , కావున అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే స్కూల్ లోని విద్యార్థులు అందరూ చేతి వేళ్ళ గోర్లును నీట్ గా కట్ చేసుకొని హ్యా%శీ%డ్ వాషింగ్ టెక్నిక్ లు గురించి తెలుసుకొని అవి పాటించిన తరువాత మాత్రమే , పరిశుభ్ర వాతావరణం లో





వుండి భోజనం తిన్న తరువాత మరగ కాచి చల్లార్చి వడబోసిన నీటితో మాత్రమే అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు . తదుపరి విద్యార్థులు తో మానవహారం చేపట్టి 1.వేసుకుందాం ..వేసుకుందాం .. అల్బెండజోల్ వేసుకుందాం 2.నిర్మూలిద్దాం..నిర్మూలిద్దాం..నులిపురుగులను నిర్మూలిద్దాం అని నినాదాలు తో డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు .వీరితో పాటు ఐ . సి.డి.ఎస్.సూపర్వైజర్. బి.తులసి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు జి.కొండబాబు, వై.అనుష , కె.శ్రావణి ,డి.రామలక్ష్మి, ఎల్.వీణ వాహిని, హెల్త్ సెక్రటరీ లు పి. నూకరత్నం,పి.శ్రీరాములు,జి.బేబీ, కె.విజయ , వరలక్ష్మి ,ఎం.రాజేశ్వరి ,ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు ,అంగన్వడీ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.

## సీఐ విద్యాసాగర్.

ఆలమూరు**(అఖండ భూమి)**
విద్యార్థిదశ నుండి చిన్నారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రావులపాలెం సర్కిల్ రూరల్ సీఐ విద్యాసాగర్ కోరారు. మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్థానిక ఎస్సై ఎం.అశోక్ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు,నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలు లైంగిక వేధింపులకు గురైతే తప్పనిసరిగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు, చిన్నపిల్లలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. లైంగిక వేధింపులు చేసిన వారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు ఉన్నాయని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ ఉన్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









# ఫార్మా ,సెజ్ కార్మికుల, ప్రజల భద్రతకై సిపిఎం రక్షణ యాత్రను అచ్చుతాపురం లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి.

అచ్చుతాపురం**(అఖండ భూమి)**
సెప్టెంబరు 16 నుండి 20 వరకు పాయకరావుపేట నుండి పరవాడ వరకు మోటార్ సైకిల్ యాత్ర నిర్వహిస్తూ 20వ తేదీన అచ్యుతాపురం జంక్షన్ లో సాయంత్రం నాలుగు గంటలకు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్. రాము కోరారు. ఈరోజు ఎస్సీ జడ్ లో ఉన్న కార్మికులతో సమావేశాలు నిర్వహించి మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రత లేదని ఏ కంపెనీలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన అభద్రతాభావం కార్మికుల్లో ఉన్నదని మన జిల్లాలో పారిశ్రామిక ప్రమాదాలు నిరంతరం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు ప్రజాప్రతినిధులు హడావుడి చేయడం తప్ప కార్మికుల భద్రత పట్టించుకోవడం లేదు అభివృద్ధి పేరుతో ఈ ప్రాంతంలో కంపెనీలు వస్తాయని వేలాది ఎకరాలు రైతులు త్యాగం చేసి నిర్వాసితులయ్యారు స్థానికులకు ఉద్యోగాలు వస్తాయని ఆశించిన ఈ ప్రాంతంలో కాలుష్యం కోరల్లో ప్రజల అల్లాడుతున్నారని, సముద్రంలో మత్య సంపద నశించి పోవడంతో మత్స్యకారులు వేటలేక వలసలు పోతున్నారు



పరిశ్రమలలో స్థానికులకు నిర్వాసితులకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలని నిబంధన ఉన్నా పట్టించుకోవడం లేదు పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించాలని ,కార్మికుల రక్షణ మొదటి ప్రాధాన్యతగా ఉండాలని ,ప్రభుత్వం, యాజమాన్యాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఈ బైక్ యాత్ర చేస్తుందని దీనికి కార్మికులు ప్రజలు నిర్వాసితులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్తిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు

## పాడి రైతుకు పశు బీమా చెక్కు పంపిణీ

అచ్యుతాపురం **(అఖండ భూమి)**
మండలం తిమ్మరాజుపేట గ్రామం హెరిటేజ్ పాడి రైతులకు హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ తులసి నాయుడు గారు ఆ గ్రామంలో కర్రీ నాగేశ్వరరావు పాడి రైతు కొన్ని రోజులు కిందట ఆవు మరణించినది 30 వేల రూపాయలు పంపిణీ చేశారు రైతులు అందరితో మాట్లాడి ఈ హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు అంతేకాకుండా ప్రతి ఆరు నెలకి బోనస్ అందజేయబడుతుందని తెలిపారు పాడి రైతు అందరితో మాట్లాడి పాడి రైతులు కష్టాలను తెలుసుకున్నారు జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి ఇంత చేయబడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్. శివబాపు నాయుడు వెటర్నరీ అసిస్టెంట్ రాము సూపర్వైజర్ జి గోవిందు కె. శ్రీను బి. అప్పారావు ఎస్.నారాయణమూర్తి ఎస్.శ్రీరాములు కె. నాగు కె. కృష్ణ మొదలైన పాడి రైతులు పాల్గొన్నారు




# శ్రీ శ్రీ ఉమా ధార మల్లేశ్వర స్వామి విగ్రహాలపై దుండగులు దాడి

గొలుగొండ అనకాపల్లి జిల్లా**(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పాత మల్లంపేట పంచాయతీలో గల ధార మల్లేశ్వర స్వామి సన్నిధిలో శివుడు విగ్రహాన్ని కొంతమంది దాతలు విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది .సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు శివుడు విగ్రహం తాలూకా చేతిలు మెడలో సర్పము. తల మీదున్న గంగమ్మని. దండగులు ధ్వంసం చేశారు శివుడి విగ్రహం ముందున్న శివలింగాన్ని పెకిలించి దూరంగా విసిరేశారు మంగళవారం తెల్లవారే పూజారి వెళ్లి చూసేసరికి పూజారి దిగ్భ్రాంతి చెందాడు దీనిపై పూజారి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని పోలీసు వారు గుర్తించి వారికి తగిన శిక్షపడేలా చేయాలని భక్తులు ప్రజలు కోరుతున్నారు



# ప్రభుత్వం బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలి..

## కొండేటి చిట్టిబాబు...




అమలాపురం **(అఖండ భూమి)**
రావుల చెరువులో జరిగినటు వంటి దీపావళి మందుగుండు సామాను తయారు కేంద్రంలో పేలుడువల్ల ధ్వంసమైన ఇళ్ల ను,కిమ్స్ అస్పటల్ లో గాయ పడిన వారిని జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు పరామర్శిం చారు.ఈ సందర్భంగా చిట్టి బాబు మాట్లాడుతూ బాధితుల కు మెరుగైన వైద్యం అందించా లని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు.క్షతగాత్రు లకు ఒక్కొక్కరికి 10 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్య క్షులు కొత్తూరు శ్రీను,అయితా బత్తుల సుభాషిణి,కాంగ్రెస్ నాయకులు వంటెద్దు బాబి, కుడిపూడి శ్రీను,ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, మండల అధ్యక్షులు రాయుడు వెంకటరమణ,మొల్లేటి వెంకటే శ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు అత్యంత చేరువుగా జనసేన పార్టీ....

నక్కపల్లి **(అఖండ భూమి)**
మండలంలో నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో రోజు రోజుకి ప్రజాసమస్యల పరిష్కారంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకి అత్యంత చేరువుగా జనసేన పార్టీ జనవాణి కార్యక్రమం. నిర్వహించడం జరిగింది నక్కవల్లి జనసేన పార్టీ కార్యాలయంలో 7వ రోజు పాయకరావుపేట నియోజకవర్గ జనవాణి కార్యక్రమం. నియోజవర్గంలో అనేక ప్రాంతాలనుంచి సమస్యలతో పెద్దలు, మహిళలు జనవాణిలో పాల్గొని వారి సమస్యలను వివరించారు అని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ తెలిపారు, పక్క నియోజకవర్గాల నుంచి కూడా ఆర్జీలు రావటం విశేషం అని అన్నారు. అర్జీలు అందుకున్న వారిలో జనసేన పార్టీ జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, పాము గణేష్, యలమంచిలి చందర్రావు, రాయవరం మండల సంయుక్త కార్యదర్శి ఎస్కే రంగనాథ్, జగన్నాథరావు, జగన్, పినపాత్రుని సతీష్, మహేష్, కొండబాబు, ప్రసన్న తదితర నాయకులు పాల్గొన్నారు.






## గంగమ్మ ఒడిలోకి గణేశుడు...

# అంగరంగ వైభవంగా నిమర్జనం కార్యక్రమం

### వినాయకుని లడ్డు వేలం పాటలో రూ. లక్ష రూపాయలు



యర్రగొండపాలెం(అఖండ భూమి)
యర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం 11వ రోజు నిమజ్జన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 11 రోజులు పాటు ప్రత్యేక పూజలు అందుకున్నటువంటి వినాయకుని చేతిలో ఉన్న లడ్డు నలంద ఉన్నత పాఠశాల ఏవో మేకల రామకృష్ణారెడ్డి వేలం పాటలో రూ. లక్షకు పాడుకున్నారు. అలాగే ప్రధాన కలిశంను కైపు వెంకటరెడ్డి రూ.95 వేలకు పాడుకున్నారు. వినాయకుని చేతిలోని పుస్తకాలను నక్కా వెంకటేశ్వర్లు రూ. 40 వేలకు పాడుకున్నారు. చిన్న లడ్డును కందూరి ప్రసాద్ రూ. 2300లకు పాడుకున్నారు. యాపిల్ కాయను లగడపాటి ఆదిలక్ష్మి రూ.1200లకు కైవసం చేసుకుంది. వినాయకుని చేతిలోని పెన్నును పేరం రమణారెడ్డి రూ.21 వేలకు గెలుచుకున్నారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్బాబు నిమజ్జన, ఊరేగింపు కార్యక్రమాలు సంధర్భంగా భక్తులకు ప్రసాదం అందించేందుకు రూ.20 వేలు అందజేశారు. కాగా యర్రగొండపాలెం పట్టణంలో నిమజ్జనానికి తరలిన చివరి విగ్రహం కావడంతో భారీ మేళ, తాళ్లతో ఆర్కెస్ట్రాతో వైభవోపేతంగా ఊరేగింపు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు యక్కలీ భాగ్యరావు, బిజ్జం రమణారెడ్డి, పరిమి ప్రసాదరావు, పాలెం నందిరెడ్డి, వనిపెంట సాయిరెడ్డి, ఆతుకూరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మ ఇండస్ట్రీలో జరుగు ఘటనపై ర్యాలీలు...

ఎలమంచిలి మండలం (అఖండ భూమి)



మండలంలో ఎలమంచిలి డివిజన్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ఫార్మ ఇండస్ట్రీలో జరుగుతున్న వంటి వరుస సంభవిస్తున్న వంటి ఘటనపై చేస్తున్న వంటి పైకి ర్యాలీకు ఎస్ఎఫ్ఐ మద్దతు తెలపడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎలమంచిలి డివిజన్ అధ్యక్షులు కే మణికంఠ మాట్లాడుతూ ఈరోజు ఫార్మా ఇండస్ట్రీలో ఏ ఎంప్లాయ్ కూడా సరైన వంటి సదుపాయాలు లేకుండా ఈరోజు యాజమాన్యం అనేది తయారవుతుంది వారి యొక్క సొంత లాభాల కోసం కార్మికులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రమాదాలు జరినా సరే పట్టించుకోని దిశగా అడుగులు వేస్తుంది అంటూ చెప్పడం జరిగింది అదేవిధంగా విద్యార్థులు తమ చదువులు చదువుకుని చదువులు అనంతరం ఏదో ఒక ఫార్మా కంపెనీలో ఉద్యోగం సంపాదిస్తే వాళ్లకి సరైన భద్ర లేని పరిస్థితి ఈరోజు మన యొక్క ప్రాంతాల్లో ఉన్నటువంటి కంపెనీలు వ్యవహరిస్తున్నాయి అంటూ బలంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎలమంచిలి డివిజన్ ఎస్ఎఫ్ఐ నాయకులు కేశవ శ్రీను గణేష్ లక్ష్మణ్ రవి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా విశ్వకర్మ మహాయజ్ఞం

యర్రగొండపాలెం (అఖండ భూమి)
యర్రగొండపాలెం పట్టణంలోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శ్రీ విశ్వకర్మ మహాయజ్ఞం మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దంపతులు హెూను మహెూత్సవంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వడ్లమాను గోవర్ధనాచారి ఆధ్వర్యంలో పై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల భక్తులు పాల్గొన్నారు.

## అల్లవరం లో "స్వచ్ఛత హి సేవ"



అల్లవరం (అఖండ భూమి)
మంగళవారం అల్లవరం మండలం గోడి గ్రామపంచా యితీ కార్యాలయం నందు సర్పంచ్ తోట శ్రీదేవి సమక్షంలో ప్లెడ్జ్,ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు,గ్రామ వార్డు సభ్యులు, గ్రామసచివా లయ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,డ్వాక్రా యానిమే టర్స్, హెల్త్ సిబ్బంది,గ్రామ పంచాయితీ సిబ్బంది హాజరయ్యారు.

# అఖండ భూమి ఎఫెక్ట్

### వినాయక చవితి పేరిట చందాలు వసూలు చేస్తే చర్యలు

### వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి

వేపాడ (అఖండ భూమి)



మండలంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని చందాలు పేరిట బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి హెచ్చరించారు. వినాయక చవితి చందాలు పేరిట దందాలు అనే శీర్షికన అఖండ భూమి లో మంగళవారం ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. అలాగే వినాయక చవితి సంధర్భంగా ఏర్పాటు చేస్తున్న అన్నసమారాధనల కోసం రోడ్లపై వాహనాలను ఆపి బలవంతంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఇకపై వాటిని సహించబోమన్నారు. అలాగే వినాయకుడి అనుపుమహెూత్సవాలలో రికార్డింగ్ డ్యాన్సులు, మహిళల అసభ్యకర నృత్యాలను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై దేవి హెచ్చరించారు.

## వైపాలెంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం





యర్రగొండపాలెం(అఖండ భూమి)
యర్రగొండపాలెం యర్రగొండపాలెం అఖండ భూమి పట్టణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. యర్రగొండపాలెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని ప్రతిజ్ఞ చేశారు. మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్డీవో బివిఎస్ సాయికుమార్, ఎంపిడివో వైవి నాగేశ్వర ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్రెడ్డి, ఎంఈవో పి ఆంజనేయులు, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్, నాయకులు మస్తాన వలి, వేగినాటి శ్రీను, కొత్తమాసు సుబ్రమణ్యం, గోళ్ల సుబ్బారావు, ఒంగోలు ఆదిరెడ్డి, చేదూరి కిశోస్, నక్కా రాములు, ఆతుకూరి క్రిష్ణయ్య, చంటి, వలి, ఆదినారాయణ, సత్యనారాయణతో పాటు అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది. ఎస్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "స్వచ్ఛత హి సేవ"

అల్లవరం (అఖండ భూమి)




అల్లవరం మండలం యెంట్రు కోన గ్రామపంచాయితీ కార్యాల యం నందు సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు సమక్షంలో ప్లెడ్జ్,ర్యాలీ కార్య క్రమం నిర్వహించారు.కార్య క్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు పంచా యతీ సెక్రటరీ ( గ్రేడ్. వి )జి. జ్యోతి ప్రియ,గ్రామ సచివాల య సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,డ్వాక్రా యానిమేట ర్స్,హెల్త్ సిబ్బంది,గ్రామపంచా యితీ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులకు సహాయం చేసిన...

### ప్రవాస భారతీయ మహిళా మండలి...

### అభినందించిన జిల్లా కలెక్టర్..



అమలాపురం (అఖండ భూమి)
ఇటీవల విజయవాడ తదితర ప్రాంతాలలో సంభవించిన అకాల వర్షాలు వరదలకు సర్వం కోల్పోయిన బాధితులు ఆదుకునే కోణంలో మానవతా దృక్పథం,దాతృత్వం చాటు కునే దిశగా ప్రవాస భారతీయ మహిళా మండలి ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ 20వేల చెక్కును,అదేవిధంగా ప్రవాస భారతీయుల తల్లులు సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ 30 వేలు చెక్కును మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు అంద జేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ముంపు బాధితుల సహాయార్థం మానవతా దృక్ప థంతో ముందుకు వచ్చి విరా ళాలు అందించడం అభినం దనీయమన్నారు.ఈ కార్య క్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు పి సత్యకుమారి, మాజీ అధ్యక్షురాలు పి. అనంతలక్ష్మి సభ్యులు వి. జమున ఏ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..మొక్కలు నాటిన ఉత్తమ ఉపాధ్యాయులు

యర్రగొండపాలెం (అఖండ భూమి)



యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎసిసిసి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కాకర్ల సత్యనారాయణ, అయ్యంబొట్లపల్లి పాఠశాలలో ఎస్జీటిగా పని చేస్తున్న మందా భాస్కర్ లకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా అవార్డులు పొందారు. వీరిద్దరు యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఎంఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్సిసిలో ఎంతో మంది విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులను, ఐఐటి ర్యాంకులు సాధించడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చిన కాకర్ల సత్యనారాయణ కృషి మరువలేనిదన్నారు. కర్తవ్య దీక్షతో పని చేసే మందా భాస్కర్ ఆర్పిగాను,ఎంఆర్పిగాను విద్యార్థులు ఉన్నతి కోసం బాటలు వేశారన్నారు. అనాథ పిల్లలను ఆదుకునే భాస్కర్ అందరికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 మల్లు నాయక్, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఫారెస్టు అధికారులు ఫక్రుద్దిన్, దాసయ్యతో పాటు ఉపాధ్యాయులు, ఎస్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ మాతా మారెమ్మ జాతర

క్రిష్ణగిరి (అఖండ భూమి)
మండలంలోని పుట్లూరు గ్రామంలో వెలసిన శ్రీ మాత మారెమ్మ అమ్మవారి జాతర సందర్భంగా భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. జాతర ఉత్సవాల భాగంగా మంగళవారం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా బంధుమిత్రుల రాకపోకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ మధుసూదన్ రావు, ఎస్సై మల్లికార్జున తమ సిబ్బందితో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.



# జత్వానీ కేసులో సూత్రధారి, పాత్ర దారి జగన్ రెడ్డే

## తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి....

అమలాపురం (అఖండ భూమి)

సాక్షి పత్రిలో మహిళలను కించ పరుస్తూ నీచపు రాతలను ఖండిస్తు ఇదేనా మహిళలకు ఇచ్చే గౌరవం జగన్ రెడ్డీ అంటూ విజయలక్ష్మి ప్రశ్నించా రు.సాక్షి పత్రికలో మహిళలను కించపరుస్తూ వార్తలు రాయ డం దుర్మార్గం అని మహిళా భ్యుదయం,మహిళా సంక్షేమం, మహిళా భద్రత అంటూ గడిచి న ఐదేళ్లు ప్రచారార్భాటాలు చేసిన జగన్మోహన్ రెడ్డి సొంత పత్రికలో మహిళను తీవ్రంగా అవమానిస్తూ తన నైజాన్ని బయటపెట్టుకున్నాడని

జత్వానీకి జరిగిన అన్యాయం పై దేశవ్యాప్తంగా మద్దతు తెలుపుతుంటే జగన్ రెడ్డి మాత్రం దోషులను కాపాడేం దుకు సాక్షిలో దిగజారుడు రాతలు రాయిస్తు రాక్షస ఆనందం పొందుతు మహిళ

లను అగౌరవపరిచేలా సాక్షిలో వార్తలు రాయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జగన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి రెడ్డి సాక్షి పత్రికకు చైర్ పర్సన్ గా ఉండి సాటి మహిళలను అవమానించడం సిగ్గుచేటు అని తీవ్రంగా హెచ్చరించారు. నా అక్క నా చెల్లి అని చెప్పు కునే జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ నుంచే జత్వాని కేసు స్కెచ్ వేసాడని తెలిపారు.జత్వానీ కేసులో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తు న్నారంటూ జగన్ రెడ్డి విష ప్రచారం చేయడం అమాను షం,రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా గడిచిన ఐదేళ్లలో మొత్తం పోలీస్ వ్యవ స్థనే భ్రష్టుపట్టించింది నువ్వు కాదా జగన్రెడ్డిఅనిప్రశ్నించారు.

జత్వానీ కేసులో తాడేపల్లి ప్యాలెస్ లోనే స్ట్రిప్ట్ రాసింది వాస్తవం కాదా అంత పెద్ద సార్ చెప్పారని ఎఫ్ ఐఆర్ నమోదై న గంటలోనే జత్వానీని అరెస్ట్ చేయడానికి ముంబై ఫ్లైట్ ఎక్కానని సస్పెండైన విశాల్ గున్నీ లిఖితపూర్వకంగా ఇచ్చి న వివరణపై ఏం చెబుతావ్ జగన్ రెడ్డీ అని ప్రశ్నించారు. జత్వానీని అరెస్ట్ చేయడానికి వెళ్లేందుకు కనీసం డీజీపీ అనుమతి కూడా తీసుకోకుం డా ముంబై వెళ్లడం దేనికి సంకేతం జగన్ రెడ్డి అని

జత్వానీ వ్యవహారంలో పెద్దల ఆదేశాలతోనే ఐపీఎస్ లు ముగ్గురూ నిబంధనలకు



పాతరేసింది వాస్తవం కాదా జత్వానీ ఆమె తప్పు చేసినట్టు ఆధారాలు లేవు కానీ అయిన ప్పటికీ కేసు పెట్టడానికి ముందే ముంబై టికెట్ బుక్ చేసు కున్నది వాస్తవం కాదా పారి శ్రామిక వేత్తను కాపాడేందుకు ఆమెపై ఏపీలో కేసు పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడింది ఎవరు జగన్ రెడ్డీ

ఒక్క మహిళను గదిలో నిర్బం ధించి వేధించి,హింసించారు. తనకు జరిగిన ఘోరంపై తల్లితో కలిసి జెత్వానీ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన ఆ ముగ్గురు ఐపీఎస్ లపై ఎన్డీఏ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేస్తే నీకు కక్షలా అనిపిస్తోందా జగన్ రెడ్డీ అని నువ్వా మహిళల గురించి మాట్లాడేది ఇప్పటికైనా మహి ళల పట్ల మీరు మీ పార్టీ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టు కొని మాట్లాడండి లేకపోతే తెలుగు మహిళలు,జనసేన వీర మహిళలు,బీజేపీ మహిళా మోర్చా మహిళలు బుద్ధి చెబు తారని తీవ్రంగా హెచ్చరిం చారు.మీడియా కో ఆర్డినేటర్ పూర్ణిమ మాట్లాడుతూ ముంబయ్ పారిశ్రామిక వేత్త జిందాల్ ను కాపాడటానికి తాడేపల్లి ప్యాలస్ లోనే ప్రణాళిక వేసి జెత్వానీ ని చిత్రహింసలు పెట్టి మళ్లీ సాక్షి పత్రికలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, మహిళల ను కించపరిచే విధంగా తప్పుడు రాతలు వ్రాయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమం లో తెలుగు మహిళా రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ మాకి రెడ్డి పూర్ణిమ, జనసేన డాక్టర్ సెల్ స్టేట్ సెక్రటరీ నాగ మానస, అమలాపురం నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు గెల్లా మీనా కుమారి,నారి శక్తి స్టేట్ కన్వీనర్ చిట్టూరి రాజే శ్వరి,మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ మోకా ఆదిలక్ష్మి,జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షు రాలు జగతా శాంతి,అడ్వాకెట్ చేట్ల మంగతాయారు,వార్డ్ మెంబెర్ తిక్కా సరస్వతి,వార్డ్ మెంబెర్ కర్రీ లక్ష్మి దుర్గ, గుమ్మడి నాగమణి,గెద్దాడ సత్యవాణి,అప్పారి సుశీల తదితరులు పాల్గొన్నారు.

# వైపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్పులు

యర్రగొండపాలెం (అఖండ భూమి)

యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బ్రిటిష్ కాలం నాటి పద్ధతులను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు యర్రగొండపాలెం పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉండే ప్రత్యేక పోడియాన్ని రద్దు చేస్తూ ప్రజలను గౌరవించాలని నిర్ణయించింది. ఇతర ప్రభుత్వ కార్యాలయాల మాదిరిగానే ఒకే ఫ్లోర్ కింద వాటిని తెచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. సబ్జెజిస్ట్రార్ పర్చీని కూడా ఎత్తులో కాకుండా సాధారణ ఫ్లోరింగ్ ఎత్తులోనే ఉండాలని సూచించింది. రిజిస్ట్రేషన్కి వచ్చిన ప్రజలు కూర్చుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేయాలని, సబ్ రిజిస్ట్రార్ కి, ప్రజలకు మధ్య టేబుల్ తప్ప మరేమీ అడ్డంగా ఉండకూడదని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్న ప్రత్యేక పోడియాన్ని తొలగించారు.

మళ్లీ పాత స్టాంపుల విక్రయాలు.

ఆస్తుల క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, ఒప్పందాలు, అఫిడవిట్లకు వినియోగించే పాత స్టాంపు పేపర్లు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి వైసీపీ పాలనలో వాటి స్థానంలో ఈ-స్టాంపులను ప్రవేశపెట్టారు. దీంతో క్రయ విక్రయదారుల నుంచి అభ్యంతరాలు వచ్చినా వాటిని గత ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. గతంలో నాసిక్ తయారయ్యే జ్యుడీషియల్ స్టాంపులను రిజిస్ట్రేషన్, అఫిడ్విట్ ఒప్పందాలు,



తదితర కార్యకలాపాలకు వినియోగించేవారు. రూ.20, రూ.50, రూ.100 స్టాంపులు సుదీర్ఘకాలంగా మన్నికగా ఉండేవి. అయితే గత వైసీపీ ప్రభుత్వం వీటిని కొనుగోలు చేయలేక నాసిక్ క్యాంపుల విక్రయాన్ని నిలిపివేసింది ఈ-స్టాంపు పేరుతో నాసిరకం పత్రాలు అందుబాటులోకి తెచ్చింది. అయితే కొద్దిరోజులకే ఈ పత్రాలు చిరిగిపోతున్నాయంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. మరోవైపు వీటిపై సబ్ రిజిస్ట్రార్లు సమాధానం చెప్పలేక తలలు పట్టుకునేవారం తాజాగా కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో సంస్కరణల పేరిట పాత విధానాన్ని అందబాటులోకి తీసుకొచ్చింది.

## శరభన్నపాలెం లో స్వచ్ఛ తహి సేవా కార్యక్రమం

### సర్పంచ్ కిముడు సత్యనారాయణ





కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)

మండలంలో శరభన్నపాలెం గ్రామంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం నిర్వహించారు ముందుగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల నుండి దుర్గమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ కి ముడు సత్యనారాయణ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్ 2న గాంధీ జయంతి ని పురస్కరించుకొని తలపెట్టిన స్వచ్ఛతహి కార్యక్రమంలో శరభన్నపాలెం లో నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే పరిసరాలన్నీ పరిశు భ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమతి వైస్ సర్పంచు త్రిమూర్తులు విఆర్పి సత్యనారాయణ వెల్ఫేర్ అసిస్టెంట్ కళ్యాణి డి ఏ చిన్న తల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటలక్ష్మి హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు

## "పడాల వీరభద్రరావు మృతి"

కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)



అనారోగ్యంతో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వడాల వీరభద్రరావు మంగళవారం కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్ లో మృతి చెందారు. వడాల వీరభద్రరావు రాజమహేంద్రవరంలో కోస్తా సమయం దినపత్రిక ఎడిటర్ గా ఉంటూ అల్లూరి సీతారామరాజు విగ్రహాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టించేందుకు ఎనలేని కృషి చేశారు దీనిలో భాగంగానే కొయ్యూరు మండలం ముంప ప్రాంతంలోని అల్లూరి సమాధిలో ఉన్న కృష్ణా దేవి పేట నందనవనములను అనేక కార్యక్రమాలు చేపట్టారు ఇటీవల రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుచే అల్లూరి సీతారామరాజు చిత్రపటాలను ప్రారంభించారు. ఇలా అనేక చోట్ల ఈ విగ్రహాల ప్రతిష్ఠించడంలో ఎనలేని కృషి చేశారు అయితే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రాజమహేంద్రవరం నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ విభాగంలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో తృదిశాస విడిచారు పడాల వీరభద్రరావు మృతి ఈ ప్రాంతానికే కాకుండా జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కు కూడా ఎంతో లోటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు

# అధికారులు ప్రోటోకాల్ ను అనుసరించాలి.

## గొలుగొండ ఎంపీపీ గజ్జలపు మణికుమారి

గొలుగొండ అనకాపల్లి జిల్లా (అఖండ భూమి)



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం సర్వసభ్య సమావేశంలో ప్రసంగించిన గొలుగొండ మండల ఎంపిపి గజ్జలపు మణికుమారి. ప్రోటోకాల్ అధికారులు తప్పని సరిగా పాటించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయం తో ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసే వద్ధతిని అధికారులు విస్మరించడం సరైనది కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పదవి కాలం రెండు సంవత్సరాలు ఉంది ఆ విషయాన్ని అధికారులు మర్చిపోకుండా గ్రామ అభివృద్ధి అందరినీ కలుపుకొని ముందుకు వెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు, వైస్ ఎం పిపి సుర్లఆదినారాయణ.స ర్పంచులు.ఎంపీటీసీలు అధికారులు.పాల్గొన్నారు

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు.

గొలుగొండ అనకాపల్లి జిల్లా (అఖండ భూమి)



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం స్థానిక ఏ ఎల్ పురం గ్రామం నందు విశ్వకర్మ భగవాన్ జయంతి బ్రహ్మంగారి ఆలయం నందు స్థానిక చేతివృత్తుల వారు కార్పెంటర్స్ అధిక సంఖ్యలో పాల్గొని రంపం ఉలి సుత్తి పలు పనిముట్లను చిత్రపటం నందు ఉంచి ఘనంగా పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు వితరణ చేసిన అనంతరం వృత్తిరీత్యా ఎక్కువ వయస్సు రిచ్చా కలిగిన బర్నికల బాబురావు తామరపల్లి వరహాలు శ్రీశైలపు రాంబాబు బర్ణికల అప్పారావు గొల్తి సత్యనారాయణ, నాగు, సాయి, మల్లిబాబు, కుమార్ విరికి సాలువాలు వేసి సన్మానించడం జరిగినది. అనంతరం స్థానిక శ్రీ కామాక్షి వీరబ్రహ్మేంద్ర వడ్రంగి పని వార్ల సంఘం సభ్యులకు చిరు బహుమతులను అందించడం జరిగినది. సాయంత్రం భజన కార్యక్రమాలకు ముమ్మర ఏర్పాట్లు చేసినట్లు సంఘం పెద్దలు తెలిపారు ఈ కార్యక్రమంలో బర్ణికుల వరహాలు, తామరపల్లి శివ, శ్రీశైలపు శివప్రసాద్, దిగు మూర్తి సతీష్, గోల్తి తాతాజీ, బర్నికుల మణికంఠ ,కట్టు మల్ల శ్రీను, ఇంజరుపు ప్రసాద్, గొల్తి వాసు స్థానిక సంఘ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం.

## 30600 రికార్డు స్థాయిలో లడ్డు పాటా.

జి మాడుగుల (అఖండ భూమి)



జి మాడుగుల మండల కేంద్రం పాత రెవిన్యూ కాలనీలో ఎర్పాటు చేసిన గణనాథుని అనుపోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వినాయకుని విగ్రహాన్ని 11 రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించారు. ఇందులో భాగంగా మేలా తాళాలు, ప్రత్యేక కళ బృందాలు, నేల డ్యాన్సులు, దింసా, కోలాటం వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి లడ్డును 30600 లకు జగ్గ%శీ% దొర రమేష్, రామకృష్ణ, గాసాడి చింటూ లు కైవాసంచేసుకున్నారు. మండలంలో ఇప్పటివరకు ఈ ఏడాది ఇంత మొత్తం లో లడ్డు పాట పాడలేదు. అలాగే నిట్టపుట్టులో వినాయకుని ఊరేగించారు. జి.మాడుగుల పురవీదులు గుండా ఊరేగించి స్థానిక మత్స్య గెడ్డలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ను ఇబ్బంది లేకుండా పోలీసులు సహకరించి, ట్రాఫిక్ ను నియంత్రించారు.

## పాలుట్ల కుర్రోడికి ఎంబిబిఎస్ సీటు

యర్రగొండపాలెం (అఖండ భూమి)



యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలుట్ల గిరిజన గూడేనికి చెందిన సేనావత్ లక్ష్మిబాయి, "నేనావత్ బలరాం నాయక్లకు ఇద్దరు సంతానం. వారిలో పెద్దవాడైన నేనావత్ మల్లేష్ నాయక్ నీట్లో అత్యధిక మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీటు పొందాడు. మల్లేష్ నాయక్ తల్లిదండ్రులిద్దరు పొలం పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. వారిది పేద కుటుంబం. దీంతో మల్లేష్ నాయక్ను ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు జిల్లాలోని సంతనూతలపాడు గురుకుల బాలుర పాఠశాలలో చదివించారు. ఇంటర్మీడియట్ను కర్నూలు జిల్లా చిన్నటేకూరులో గల అంబేద్కర్ జూనియర్ కళాశాలలో చదివించారు. ఇంటర్మీడియట్ అనంతరం మల్లేష్ నాయక్ ఎలాంటి శిక్షణ తీసుకోకుండానే జాతీయ స్థాయిలో జరిగినచ నీట్ పరీక్షలోఓ 200098 ర్యాంకు సాధించాడు. ఎస్టీ కేటగిరిలో 2710 ర్యాంకు కైవసం చేసుకున్నాడు. దీంతో మల్లేష్ నాయక్కు రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు కేటాయించారు. ఈనెల 19వ తేదిన కళాశాలలో చేరేందుకు సిద్దమవుతున్నారు. ఈ క్రమంలో దట్టమైన నల్లమల అటవీ ప్రాంతానికి చెందిన గిరిజన విద్యార్థి ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల పాలుట్ల గిరిజన గూడెం వాసులతో పాటు మల్లేష్ నాయక్కు పలువురు అభినందించారు.

# ప్రధానమంత్రి జన్మన్ పథకం గిరిజనులకు వరం.

పుల్లలచెరువు **(అఖండ భూమి)**




పుల్లలచెరువు మండలములో జరిగిన (17-09-2024) ఎంపీడీఓ అఫిస్ నందు సాయికుమార్ ఆధ్వర్యంలో పీఎం జన్మం 2024-2025 ప్రొగ్రమ్మె నిర్వహించడం జరిగినది. ఈ ప్రోగ్రాములో భాగంగా పుల్లలచేరువు మండలంలోని 14 చెంచు గూడేలలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమలు అన్ని శాఖల అధికార్లుతో సమన్వయము చేసుకొని చెంచు కుటుంబలకు పెన్షన్స్ గాని, రేషన్ కార్డ్స్ గాని, గృహాలు గాని, విద్యుత్ గాని, రహదారులు గాని, జీవనోపాదులు గాని, %జూఎంంఎఎ, జూఎ యియిఎఎ% గాని, పౌష్టిక ఆహారము గాని, ఆరోగ్యపరముగాని , గ్యాస్ కనెక్షన్ గాని , విద్య విషయాలు గాని మొదలగు అంశములలో ఏ చెంచు కుటుంబము వెనుకబడిన యెడల వారికి వ్యక్తిగతముగాను, సామాజికంగాను అన్ని విషయాలలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చెంచులు అభివృద్ధికి పాటుపడలి అని తెలియజేసినరు. ఈ సమావేశములో ఎంపీడీఓ మరియాదాస్ ఏసీ లక్ష్మిరెడ్డి %ఖుజూఎ% , సీసీలు పాలుగొన్నారు ప్రధానమంత్రి జన్మన్

# పేకాట శిబిరంపై దాడి, ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్ట్.

ఆలమూరు **(అఖండ భూమి)**



గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన సంఘటన ఆలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. ఎస్సై ఎం.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన ఆలమూరు శివారు పంట పొలాల్లో ముగ్గురు వ్యక్తులు పేకాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో ఎస్సైతో పాటు పోలీసులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 2420/-లు నగదు, ప్లేయింగ్ కార్డ్ లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పౌష్టికాహారం పంపిణీ

ఇచ్చాపురం **(అఖండ భూమి)**



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మున్సిపాలిటీలోని 21 వ వార్డులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని సిడిపిఓ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన 21 వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ యాదవ్ గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈనెల 30వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ నాగరాణి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు కాళ్లజయ, ఉమారాణి,ఆశ వర్కర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వర స్వామికి విశేష పూజ.....

శ్రీశైలం **(అఖండ భూమి)**

లోక కళ్యాణం కోసం దేవస్థానం మంగళవారం ఆలయ ప్రాంగణంలో నందీశ్వర స్వామి (శనగల బసవన్నకు )కి విశేష పూజలు నిర్వహించారు.



ప్రతి మంగళవారము మరియు త్రయోదశి రోజున దేవస్థానం సేవగా, ఈ కైకర్యం జరిపించబడుతుంది. ప్రదోష కాలము అనగా సాయం సంధ్యా సమయంలో ఈ విశేష పూజలు నిర్వహించబడతారు.

ఈ విశేష అర్చనలో ముందుగా లోక క్షేమం కొరకు దేశం శాంతి సౌభాగ్యాలతో ఉండాలని, పకృతి వైపరీత్యాలు సంభవించకుండా సరైన కాలంలో వర్షాలు కురవాలని, పంటలు పండాలని పాడి సమృద్ధిగా ఉండాలని, జనులు ఆయుఅరోగ్యాలు కలిగి అకాల మరణాలు సంభవించకుండా,దేశంలో అగ్ని ప్రమాదాలు వాహన ప్రమాదాలు జరగకుండా, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చక స్వాములు వేద పండితులు సంకల్పం చెప్పబడింది.

అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించేందుకు గణపతిని స్వామివారికి పూజ చేసి, ఆ తర్వాత నందీశ్వర స్వామికి శాస్త్రత్తంగా పంచామృతాలతో, పలోదకాలతో, హరిదోద్వాకం, కుంకుమోదకం, గందోదకం బస్మోదకం, రుద్రోదోకం పుష్పదోకం, సువర్ణదకం మరియు మల్లికా గుండంలోని శుద్ధ జలంతో అభిషేకం నిర్వహించారు.

నందీశ్వర స్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.

వృషభ సూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్రోప్తంగా ఈ అభిషేకం తర్వాత నందీశ్వర స్వామికి నూతన వస్త్ర దర్పణం విశేష పుష్ప అర్చనలను, నానబెట్టిన శనగలను నందీశ్వర స్వామికి సమర్పించబడింది.

చివరిసారిగా నందీశ్వర స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో..... ఘన సన్మానం

## కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.... ఎంపీ హరీష్ బాల యోగి.... ఎమ్మెల్యే అయితాబత్తులకు...




అమలాపురం **(అఖండ భూమి)**

ఈ కార్యక్రమంలో కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ అమ లాపురంలో మొదలుపెట్టిన మెడికల్ కాలేజీ ఆగనివ్వ కుండా బడుగు బలహీన వర్గాలకు అన్ని కులాల్లోనూ ఆర్థిక పరిస్థితుల్లో వెనుకబడి ఉన్నట్టువంటి వారికి ఇబ్బంది ఆటంకం లేకుండా ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మెడికల్ కాలేజీ పూర్తి చేసే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరారు ఆ అంటే అమలా పురం అభివృద్ధి చేసే అమలా పురం ఎమ్మెల్యే ఆనందరావు కు మంత్రి వాసంశెట్టి శుభాసు కు ఎంపీ హరీష్ మాధుర్కు ఏ సహాయం కావాలన్నా వ్యాపార స్తులు తరుపున మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని మాటిచ్చారు. చిరు వ్యాపారులకు ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రాయితీలను అందించాల ని వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే విధంగా ఈఎస్ఐ హాస్పిటల్ కూడా సిద్ధం చేయా లని కార్మికులుగా పనిచేసే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా ప్రయ త్నాలు చేయాలని కోరారు. అమలాపురంలో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని హైవేకు దగ్గరగా ఉండే విధంగా చూడా లని అప్పుడే అమలాపురంలో ఉన్న ట్రాఫిక్ విషయంలో ఏ ఇబ్బందులు ఆటంకాలు ఉండవని తాతాజీ తెలిపారు.

కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ

ఎలక్షన్కు ముందు మేము ఏదైతే హామీలు ఇచ్చామో తప్పకుండా నెరవేరుస్తామని రామచంద్రపురం లో నేను పోటీ చేసినప్పటికీ అమలా పురం లో ఉన్న నా పెద్దలంద రూ అక్కడ నాయకులకు ఫోన్ చేసి నన్ను గెలిపించడంలో ప్రత్యేక పాత్ర పోషించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ హరీష్ బాలయోగి,మాట్లాడు తూ కోనసీమకు రైలు కూత తప్పకుండా వినపడుతుందని నాన్నగారు బాటలో తప్ప కుండా నేను నడుస్తానని నాన్న పై ఉన్న అభిమానంతో నన్ను గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తప్పకుండా నన్ను కలిసి మీ అవసరాలు చెప్పొచ్చని తెలి పారు. ఎమ్మెల్యే అయితా బత్తుల అనందరావు మాట్లా

డుతూ అమలాపురం పట్టణాన్ని ఒక అభివృద్ధి పదంలో నడిపించడానికి అమలాపురం పట్టణాన్ని కొత్త ఆంగులతో నిర్మించడానికి వ్యాపారస్తులు కూడా పూర్తిగా సహకరించాలని అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ కి ఏ విధమైన అంతరాయం కలగకుండా తొమ్మిది ప్రతిష్టా త్మకమైన వంతునలను నిర్మిం చడానికి సిద్ధంగా ఉన్నామని వాటికి అనుగుణమైన మ్యాపు లను సిద్ధం చేశామని భవిష్య త్తులో అమలాపురం ని ఒక మహా పట్టణంగా చూడాలని నా చిరకాల కోరికని ఇదే అమలాపురంలో నేను ఆరవ తరగతి చదువుతున్నప్పుడు నుంచి ఇప్పటివరకు అదే పట్టణం కనబడుతుందని అందుకు భిన్నంగా తూపు రేఖలు మార్చి ఎస్ యానం వరకు మున్సిపల్ కార్పొరేషన్ అయ్యేంతవరకు అభివృద్ధి ఆగదని తెలియ జేశారు

# భారతదేశ 14 వ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 74వ జయంతి.

యానం **(అఖండ భూమి)**



నరేంద్ర మోడీ దామోదరదాస్ ముల్చంద్ మోడీ హీరాబెన్ మోదీ దంపతులకు 1950 సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని మెహ్సానా జిల్లాలోని వాద్‌నగర్‌లో ఒక దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన నరేంద్ర దామోదరదాస్ మోడీ. నరేంద్ర మోడీ పాఠశాల విద్యను వాద్ నగర్ లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి దూర విద్య ద్వారా రాజనీతి శాస్త్రంలో డిగ్రీ, గుజరాత్ విశ్వవిద్యాలయం నుంచి రాజనీతి శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసి విద్యార్థి దశలోనే ఆర్. ఎస్.ఎస్ లో చేరి వాద్-నగర్ లో స్వయం సేవక్ గా శాఖలకు వెళ్లి 1970లో అహ్మదాబాద్ చేరుకొని ఆర్.ఎస్.ఎస్ లో చేరి అతి కొద్ది కాలంలోనే కీలకమైన బాధ్యతలు చేపట్టిన మోడీ.ఒక మారుమూల గ్రామంలో టీ-అమ్మడం ద్వారా ప్రారంభమైన మోడీ జీవితం కాలక్రమంలో అనేక మలుపులు తిరిగి నేడు భారతదేశ 14 వ ఎదురులేని ప్రధానమంత్రిగా కొనసాగుతున్న మోడీ.

# ద్రవిడ ఉద్యమ పితామహుడు పెరియర్ రామస్వామి145వ జయంతి.



యానం **(అఖండ భూమి)**

పెరియర్ రామస్వామి 145వ జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన యానం ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామి,ఎస్పీ రాజశేఖరన్,సి.ఐ షణ్ముగం,ఎస్.ఐ మురుగానందం,ఎస్సై శేరునూకరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై- శేరు నూకరాజు మాట్లాడుతూ పెరియర్ రామస్వామి 17 సెప్టెంబర్ 1879 న జన్మించారని ఈయనను ఈరోడ్ వెంకట-రామసామి పెరియార్ అని, తంథై పెరియార్ అని, ద్రావిడ ఉద్యమ పితామహుడని కూడా పిలుస్తారని ఈయన భారతీయ తత్వవేత్త, రాజకీయవేత్త, స్వాతంత్ర్య మరియు సామాజిక కార్యకర్త, ఈయన ఆత్మగౌరవ ఉద్యమం లేదా ద్రావిడ ఉద్యమాన్ని ప్రారంభించారని రామస్వామి తమిళనాడులో బ్రాహ్మణ ఆధిపత్యం మరియు లింగ- కుల అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని మరియు దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలను కలుపుతూ ద్రవిడ నాడు అనే స్వతంత్ర రాష్ట్ర ఏర్పాటును ప్రతిపాదించారని ఈయన ద్రావిడర్ కజగం అనే సామాజిక-సాంస్కృతిక సంస్థ స్థాపకుడు కూడా, పెరియార్

కాంగ్రెస్ పార్టీకి మరియు మహాత్మా గాంధీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను తెలియజేయడానికి కుడి అరసు అనే వారపత్రికను ప్రారంభించారని భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రం పెరియార్ రామసామి జన్మదినాన్ని సామాజిక న్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని ఈ సందర్భంగా ఎస్సై-నూకరాజు తెలిపారు.

# జాతీయ నులి పురుగులు దినోత్సవం.

తాళ్ళరేవు **(అఖండ భూమి)**



తాళ్ళరేవు మండలం పి.మల్లవరం పంచాయతీ ఎ.యన్. యం.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పి.మల్లవరం పంచాయతీ పరిధిలో గల పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో 570 మందికి పిల్లలకి డి-వార్మింగ్ మందులను మండల అభివృద్ధి అధికారి అనుపమ సమక్షంలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా

తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ(బాబి) మాట్లాడుతూ నులి పురుగులనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు ఈ వ్యాధి కారకాన్ని అస్కారియాసిస్ అంటారని ఇవి పేగుల్లో నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు ఇవి నెలల్లో గుడ్లు లార్వాలుగా వృద్ధి చెందుతాయని వీటి ద్వారా శరీరంలో రక్తహీనత,పోషకాహార లోపం,ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి,వికారం, విరోచనాలు,బరువు తగ్గడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతాయని నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ,పోషకాల గ్రాహ్యత ను మెరుగుపర్చే ప్రయోజనాలు కలుగజేస్తుందని

ప్రధానంగా అపరిశుభ్రత వల్ల నులి పురుగులు వ్యాపిస్తాయని

ఈ సందర్భంగా బాబి తెలిపారు.

ఈ-కార్యక్రమంలో ధూళిపూడి వెంకటరమణ(బాబి), హెల్త్ సిబ్బంది అభినవ్, తనీషా,పుష్పా, అనంత,పార్వతి, పంచాయతీ కార్యదర్శి సూరంపూడి రమణ, పితాని శ్రీరాం, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తుల వెంకటరమణ, పంపన రామకృష్ణ, నేతల నాగార్జున, కుమార్ శ్రీ, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన భారతి నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ



,ఇచ్చాపురం: **(అఖండ భూమి)**

జాతీయ నులిపురుగుల నిర్మలనా దినోత్సవ కార్యక్రమం లో భాగంగా మంగళవారం వైద్య, ఆరోగ్య సిబ్బంది పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండోస్ మాత్రలను వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్ఞాన భారతి పాఠశాలలో జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి, సీఈవో జోహార్ ఖాన్ పరిరక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులందరికీ తప్పనిసరిగా ఈ మాత్రలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని జోహార్ ఖాన్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలకు విచ్చేసిన వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలనా అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, పీఈటి కైలాస పండా తదితరులు పాల్గొన్నారు.